
ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 63 | మంగళవారం 04-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

### గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ



**గాంధీనగర్,మార్చి3 :** ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొను న్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.



## కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

**కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి**

**తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం**

**కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి**

**బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు**

**గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి**

**కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సిఎం రేవంత్ భేటీ**

**పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ**

**న్యూఢిల్లీ,మార్చి3:** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు.

## చెత్త నిర్ణయాలతో సంక్షోభంలోకి తెలంగాణ

**కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్**

**సీఎం రేవంత్ తప్పిదాల వల్ల పడిపోయిన వృద్ధిరేటు : కేటీఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి3:** సీఎం రేవంత్‌రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

## తెలంగాణలో సీఎం మార్పు తథ్యం

**కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మార్పే దీనికి నిదర్శనం**

**బిజెఎల్‌పి నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,మార్చి3:** తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి మారారంటే.. ఇక మారేది ముఖ్యమంత్రేనని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ టీమ్ నుంచి కొత్త ఇంఛార్జిని పెట్టారన్నారు. సోమవారం ఆయన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'సీఎం ఛేంజ్ అనే మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారు. సీఎంను మార్చేందుకు ఆమె గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయం. వనపర్తి సభలో ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. దిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం ఆయనకు ముఖ్యం. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పింది. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది. ఒక్క మంత్రి కూడా సీఎంని ఖాతరు చేయడంలేదు' అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు.





## అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

– అనోరా మూవీకి అవార్డులు పంట – అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక

**లాస్‌ఎంజిల్స్,మార్చి3:** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు.

## కాంగ్రెస్ సర్కారుకు కవిత డెడ్ లైన్..

**ఈనెల 8 లోపు మహిళలకు**

**రూ.2500 సాయంపై ప్రకటన చేయాలి**

**ఇవాళ సీఎంకు 10 వేల పోస్టుకార్డులు**

**ఆ తర్వాత సోనియా గాంధీకి లక్షల ఉత్తరాలు పంపుతాం**


**ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక**



**తోవ్వ,హైదరాబాద్. మార్చ్ 03** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై పోస్టు కార్డు ఉద్యమాన్ని మొదలు పెట్టినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీకవిత తెలిపారు .తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపిస్తున్నా మన్నారు. మార్చి 8 లోపు మహిళలకు నెలకు రూ.2500 హామీపై ప్రకటన చేయకపోతే లక్షలాది పోస్టు కార్డులను రాసి ఢిల్లీలో ఉన్న సోనియా గాంధీకి పంపిస్తామని హెచ్చరించారు. ఇవాళఆమె హైదరాబాద్లో మీడియాతో మాట్లాడుతూ.. ఆడబిడ్డల పట్లకాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని అన్నారు.మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కోసంకాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని కవిత ప్రశ్నించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్ నకు పోలిక లేదని విమ ర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో తప్ప పెద్దఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదన్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు.

## పొదిల పార్వతి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న

# తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్



**తొలిసమయం, ఇల్లందు, మార్చి 3 :**
యాదవ సంఘం నాయకులు పొదిల చిన్న పాపారావు సతీమణి పొదిల పార్వతి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఈరోజు జరిగిన వారి దర్శన కర్మ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లాఅఖిలభారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తోడుగా నీడగా ఇన్నాళ్లు తనతో జీవితాన్ని పంచుకొని చివరి దశలో సతీమణిని కోల్పోవడం దురదృష్టకరమని, విచారం వ్యక్తం చేశారు పాపారావును, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు కార్యకర్తలు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రస్తావించగా అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా కొత్త రేషన్ కార్డులు ఇండ్లు, కొత్త పింఛన్లు మంజూరు అవుతాయని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, గోసు మధు, తోడేటి లింగ రాజు, పొదిల సతీష్, పొదిల తిరపయ్య పొదిల భూపతి, పల్లపాటి పుల్లారావు పొదిల బిక్షం పొదిల పాపారావు, మేకల మల్లికార్జునరావు శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, పొదిల రాజు, నవ్య పొదిల రాము , చిలకల లత శ్రీ, నాగరాజు మీగడ అంజయ్య , గడ్డం రామయ్య మరియు తదితర బంధు మిత్రులు పాల్గొన్నారు.

# పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి

**పురోగతిపై సంతృప్తి.. మరింత కృషి దిశగా పయనించాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3**
ఖమ్మం,కొత్తగూడెం,పెద్దపల్లి, కాగజ్‌నగర్ , నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి డైరెక్టర్ చేతుల మీదుగా క్యాష్ అవార్డులు.. ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసిడిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబికమలాసన్‌రెడ్డి అన్నారు. సోమవారంఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్‌శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణలో ఎక్సైజ్‌శాఖ పట్టుకుంటున్న గంజాయిలో 90 శాతం గంజా యిని భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జి ల్లాలో పట్టుకోవడం అనందంగా ఉందన్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుంద-ని అన్నారు.నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు.గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జీషీట్స్ రాయాలని సూచించారు.ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు.ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్‌నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గురికి, అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్‌లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్‌లు తిరుపతి, కరమ్‌చంద్ పాల్గొన్నారు. ఏసి గణేష్,సీఐ రహిమ్‌ఉన్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్‌లను డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# జాతీయస్థాయిలో రజిత పథకాన్ని సాధించిన ఎం. రుచిత కు ఘనంగా సన్మానం

**గురుకుల బాలికలకు పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ**

**అత్యధికంగా మార్కులు సాధించాలి...**

**పేరెంట్స్ కమిటీ ప్రోత్సవమ్ ఆదర్శం... కృతజ్ఞతలు తెలిపిన డి సి ఓ, కళాశాల ప్రిన్సిపల్ పి అపర్ణ....**





**తొలి సమయం వరంగల్ బ్యూరో మార్చి03:**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థిని ఏం రుచిత ఇటీవలే పాట్నాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో రజిత పథకాన్ని సాధించిన రుచిత తో పాటు వారి తల్లిదండ్రులను పేరెంట్స్ కమిటీ సోమవారం ఘనంగా సన్మానం చేసి వారికి మెమొంటో ఇవ్వడం జరిగింది.రుచిత తల్లిదండ్రులు మాట్లాడుతూ నా బిడ్డ ధైర్య సాహసాలను చూసి కళాశాల ప్రిన్సిపల్ పి. అపర్ణ కృషితో అంత దూరం వెళ్లి పథకాన్ని సాధించడం నాకు ఎంతో గర్వకారణం అని అన్నారు... పేరెంట్స్ కమిటీ సభ్యులందరికీ మేమెంతో రుణపడి ఉంటామని ఆయన అన్నారు. అట్లాగే పేరెంట్స్ కమిటీ కృషితో సహాయ సహకారాలు అందించిన కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

**బాలికలకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ....**
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మరియు కళాశాలలో చదువుతున్న ఇంటర్ సెకండియర్ విద్యార్థులతో పాటు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లకు 160 పరీక్ష రైటింగ్ ప్యాడ్స్ లతోపాటు 160 పెన్నులను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.. మంచి మార్కులతో మీరంతా ఉత్తీర్ణత సాధించాలని మీ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేరుస్తారని... అట్లాగే గురుకులానికి మీకు బోధించిన ఉపాధ్యాయ బృందానికి పేరు తెస్తారని పేరెంట్స్ కమిటీ కోరుకుంటున్నారు.. ప్రైవేట్ విద్యాసంస్థల దీటుగా సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పేరెంట్స్ కమిటీ ఆదర్శం... మా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలను ప్రోత్సహించిన కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన వరంగల్ డి సి ఓ కళాశాల ప్రిన్సిపల్ పి అపర్ణ ... అనంతరం ప్రిన్సిపల్ పి అపర్ణ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాల పేరెంట్స్ కమిటీ సోమవారం 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు రానున్న రెండు రోజులలో పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పెన్నులను మరియు పరీక్ష రాయడానికి ఉపయోగపడే ప్యాడ్స్ లను అందజేసి అట్లాగే వివిధ రంగాల్లో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు... ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ జోష్న, స్వాతి పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి, వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి కమిటీ సభ్యులు మంకాల యాదగిరి, పొన్నగంటి స్వామి, ఉపేందర్, ములుగురి సుమన్, సుమలత, గోగుల లావణ్య, ఐలపాక స్వప్న, బండారి రాజు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి మార్చి 3**
దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మన్ బట్టు నాయక్ పంపిణీ చేయడం జరిగినది. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ సహకారంతో పెద్ద ముప్పారం గ్రామంలో గుర్రం ఎలేంద్ర తండ్రి ఉప్పలయ్య కు రు.47500. పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్, మండల నాయకులు పొన్నేటి బాలాజీ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, సెగ్గం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3**
కొత్తగూడెం : కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆదారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని,వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.పాఠశాలలు, కళాశాలల,వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా కూలి చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సీఎం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ.5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు.

## వేసవిలో తాగు నీటిని నివారణకు చర్యలు

**ఎమ్మెల్యే చొరవతో తొర్రూరు పట్టణవాసులకు చర్లబావి నీళ్లు అందుబాటులోకి**

**చర్లబావిని శుద్ధి చేసి పట్టణవాసులకు అందించనున్న మున్సిపల్ అధికారులు**

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**తొలి సమయం తొర్రూరు మార్చి 3**
తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఫిబ్రవరి 12వ తారీఖు వరకు తొర్రూర్ పట్టణంలోని చర్ల బావి హరిపిరాల రోడ్డులోని బావులను సందర్శించి బావులను శుద్ధి చేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించగా కమిషనర్ చెర్ల బావిని శుద్ధి చేయించి పట్టణ ప్రజలకు అందించడం జరుగుతుంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూర్ మండలంలో వేసవిలో ప్రజలకు తాగునీటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు తాగునీటి సమస్యలు ఎటువంటి వచ్చిన నా దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని ఆ యొక్క ప్రాంత నాయకులకు గానీ తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తు వేసవిలో రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు. ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులతో చర్చించి నిరాటకంగా సేవలం దించడానికి మీ ఎమ్మెల్యేగా ఎప్పటికీ అందుబాటులో ఉంటానని అన్నారు

## సౌండ్ తగ్గించమన్నందుకు మహిళపై ముగ్గురు వ్యక్తుల దాడి

**తొలిసమయం మార్చి 03 :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ప్రతినిధి ఏజాజ్ అలీ కొత్తగూడ మండలంలో ఓ మహిళపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. గోవిందాపురం గ్రామానికి చెందిన తాటి కృష్ణ, తాటి సన్నీ, పాయం కాంతమ్మ లు తమ ఇంటి దగ్గర డెక్కు స్పీకర్స్ ఫుల్ సౌండ్ పెట్టుకున్నారు. దీన్ని అసౌకర్యంగా భావించిన పాయం యశోద స్పీకర్ సౌండ్ తగ్గించాలని కోరింది. ఈ క్రమంలో వీరి మధ్య గొడవ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ఆగ్రహానికి గురై యశోదపై దాడి చేసి గాయపరిచారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు కొత్తగూడ ఎస్సై కుశ కుమార్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర






**తొలి సమయం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3**

ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. భద్రాద్రి కొత్తగూడెం లోని ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్ ) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు.పేదలకు తక్కువ ఖర్చుతో పటిష్ఠంగా, పూర్తి భద్రతతో ఇండ్లు ఎలా నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలని సూచించారు.ప్రభుత్వం అందజేసే రూ.5లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నాలుగు దశల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు, రెండవ విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష 25 వేల రూపాయలు, మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు మరియు నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పేదలకు నిర్మించే ఇండ్లను నాణ్యంగా మరియు దృఢంగా నిర్మించాలన్నారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, న్యాక్ అధికారిని హెప్సిబా , ఇన్స్పెక్టర్ కరుణాకర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హత్యకేసును ఛేదించిన పోలీసులు




**తొలి సమయం భద్రాద్రి కొత్త గూడెం మార్చి 03**

మణుగూరు మండలం లో దుర్గా కంపెనీ లో పనిచేసే యువకుడి హత్య కేసు మిస్టరీ ను పోలీసులు చేదించి నిందితుడిని అరెస్టు చేశారు.ఈ మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సోమవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, సిఐ సతీష్ కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజిత కుమార్ ,నిందితుడి వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 27 న రాత్రి మణుగూరు దుర్గా ఓసి కంపెనీ లో మెకానిక్ హెల్పర్ గా పనిచేయుచున్న మధ్యప్రదేశ్ కు చెందిన ముని ప్రసాద్ విశ్వకర్మ క్యాంపు సమీపంలో హత్యకు గురి అయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై 28.2.2025 దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్. దర్యాప్తులో భాగంగా మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ లతో క్యాంపు చుట్టుపక్కల అనుమానితుల ఆధారాల కోసం వెతకడం జరిగింది. ఎస్సై ప్రసాద్, ఎస్సై రంజిత్, ట్రైని ఎస్సై మనీషా లతో మూడు బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల బెల్ట్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల లో మృతుడు తిరిగిన చోట్ల సీసీ కెమెరాలలో అనుమానితుల గురించి వెతకడం జరిగింది.ఈ క్రమంలో మార్చి 2 న ఈ కేసులో అనుమానితులు గా ఉన్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన పరమ్ వినోద్ సింగ్(19) మహదివ్య గ్రామం, గోగాంబ మండలం, గుజరాత్ (పంచ మహా జిల్లా) గుజరాత్ (రాష్ట్రం) తగిన ఆధారాలతో విచారించగా అతడు నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళితే తేది 27.02.25 రాత్రి 7 గంటలకు నేరస్థుడు మరియు మృతుడు తమ డ్యూటీ ముగించుకొని మణుగూరు పూల మార్కెట్ ఏరియాలో బెల్ట్ షాపులో మద్యం మరియు ఫ్రైడ్ రైస్ తీసుకొని క్యాంపు దగ్గరలో గల కాలువలో మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరిగి కోపోద్రిక్తుడైన వినోద్ సింహ మద్యం మత్తులో ముని ప్రసాద్ తలపై బలంగా మోదడం వలన ముని ప్రసాద్ అక్కడికక్కడే చనిపోయాడు.ఇట్టి కేసును చేదించిన ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తో పాటు అతనికి సహకరించిన ఎస్సైలు ప్రసాద్, రంజిత్ మరియు ట్రైనీ ఎస్ఐ మనీషా సిబ్బంది వీర, షమీం, రామారావు లను డీఎస్పీ అభినందించడం జరిగింది.

# ఆత్మకూర్లో భూ కబ్జాలపై ప్రత్యేక కమీషన్తో విచారణ జరిపించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు

**తొలిసమయం, ఇల్లందు మార్చి 3.**

ఆత్మకూరులో భూకబ్జాలపై ప్రత్యేక కమిషన్ వేసి విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ఆత్మకూరు పట్టణం బాబా నగర్ కాలనీ టిఎన్జీవో భవన్ పక్కన 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులు నిర్మిస్తున్నారని కమీషనర్ టి పి ఓ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో 5 రోజులపాటు నిర్మాణాలు ఆపాలని, ఆక్రమణదారుపై చర్య తీసుకోవాలని నిరసన దీక్ష చేపట్టినా చర్య తీసుకోలేదని వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ భూములను సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని దృష్టికి తెచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కబ్జాలపై కలెక్టర్కు వివరించామని తగు చర్య తీసుకుంటామని సానుకూలంగా స్పందించార న్నారు. ఆత్మకూరులో ప్రైవేట్ వెంచర్లు వేసినప్పుడు 10 శాతం భూమిని ప్రజల సౌకర్యం కోసం ఖాళీగా ఉంచగా, ఆ భూములను కొందరు కబ్జా చేశారన్నారు. స్మశాన వాటిక భూములను కూడా ఆక్రమించారన్నారు కబ్జా చేసిన భూములకు సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్నారు. బంగారు శ్రీనివాసులు రోడ్డున ఆక్రమించి నిర్మిస్తున్న రెండు షాపుల నిర్మాణాన్ని ఆపాలని కమీషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, నిర్మాణం కొనసాగుతూనే ఉందన్నారు. కారకులైన కమీషనర్ టిపిఓ సబ్ రిజిస్టార్ లను సస్పెండ్ చేయాలన్నారు. చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జే రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ ,శ్రీహరి, మండల నేతలు లక్ష్మీనారాయణ చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**తొలి సమయం తొర్రూరు మార్చి 3**

రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గత 20 రోజులు నుండి టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేసుకుని ఈరోజు ఫైనల్ మ్యాచ్ గెలిచిన టీంకు బహుమతి ప్రధానం చేసిన ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పొరపాటు శ్రీనివాస్ రెడ్డి బహుమతి దాతలు లేదా దశమంత రెడ్డి కోల నాగరాజు గౌడ్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు కమిటీ నాయకులు పాల్గొన్నారు



# రేషన్ డీలర్,అంగన్వాడి ఖాళీలను భర్తీ చేయాలి

## ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్



**తొలి సమయం,మహబూబాబాద్ ఫిబ్రవరి 3:**

మహబూబాబాద్ మరియు తొర్రూరు రెవెన్యూ డివిజన్ ల లోని ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ లు మరియు వెంటనే భర్తీ చెయ్యాలని (బీజేపీ )ఓబీసీ జిల్లా ప్రసిడెంట్ పైండ్ల శ్రీనివాసు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా పరిధి తొర్రూర్ రెవిన్యూ డివిజన్ లో సుమారు 30రేషన్ డీలర్ పోస్టులు కాలిగా ఉన్నాయి అన్నారు, రేషన్ తీసుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అదే విదంగా మహబూబాబాద్ డోర్నకల్ మరిపెడ తొర్రూర్ గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కింద అంగన్వాడీ టీచర్లు మరియు ఆయా పోస్టులను భర్తీ చేయాలన్నారు కాబట్టి మహబూబాబాద్, తొర్రూర్ డివిజన్ లలోని ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని రేషన్ డీలర్స్ మరియు అంగన్ వాడి టీచర్స్ ఖాళీలను పరిశీలన చేసి వెంటనే భర్తీ చెయ్యాలి అన్నారు.

# త్రాసుపామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ భార్గవ్



**తొలి సమయం : భద్రాది కొత్తగూడెం జిల్లా మార్చి 3**

పినపాక మండలం ఎట్టకేలకు శ్వేత నాగులు స్నేక్ క్యాచర్ సాయంతో పట్టుకున్నారు.వివరాలు గత నాలుగు రోజులుగా పినపాక మండలం లోని ఉప్పాక ప్రాథమికోన్నత పాఠశాల దగ్గరలో గల పురాతన బావిలో పడి ఉన్న గోధుమ త్రాసు పామును, ములుగు జిల్లా వెంకటాపురానికి చెందిన స్నేక్యాచార్ భార్గవ్ పట్టుకున్నారు. సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణరావు సోషల్ మీడియా వేదికగా ఇచ్చిన సమాచారం మేరకు, పినపాక మండల పంచాయతీ అధికారులు ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకొని స్నేక్ క్యాచర్ భార్గవ్ సహాయంతో పామును బయటకు తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. భార్గవ్ మాట్లాడుతూ.. అంతరించిపోయే ప్రాణుల జాబితాలో గోధుమ త్రాసు సైతం ఉందని, వన్యప్రాణులకు ఎటువంటి హాని కలిగించొద్దని, తనకు సమాచారం అందిస్తే తప్పకుండా వచ్చి సహాయం అందిస్తానని భార్గవ్ తెలిపారు. కార్యక్రమంలో పినపాక ఎంపీఓ కే.వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3**

జూలూరుపాడు మండలంలోని సాయిరాం తండా గ్రామంలోబుధవారం అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వసం కోల్పోయి నిరాశ్రులైయిన గూగులోత్ వీరు కుటుంబాన్ని సోమవారం జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు పరామర్శించారు. అగ్ని ప్రమాద ఘటన బాధాకరమని, వీరు కుటుంబాన్ని ఓదార్చారు. అగ్నిప్రమాదంలో కట్టుబట్టలతో బయటపడిన వీరు కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, బట్టలు అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లంగి సంతోష్, ఇమ్రాన్,చందు, బి. శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరు వర్గాల మధ్య ఘర్షణ నలుగురికి తీవ్ర గాయాలు

**భూమి విషయంలో కత్తులతో దాడి చేసుకున్న సంఘటన**

**నలుగురుకి తీవ్ర గాయాలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 3**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామంలో భూమి విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ పలువురు తీవ్ర గాయాలు దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు,చిన్న గోల్లగూడెం గ్రామానికి చెందిన కవులూరి వెంకటేశ్వరరావు,కవులూరి రామకృష్ణ గత కొంతకాలం నుంచి అదే ఊరు కి చెందిన కవులూరి సంజీవరావు కౌలూరి ఏసుబాబు భూమి విషయంలో ఇరు కుటుంబాల మధ్య గత కొంతకాలం నుంచి భూవివాదం నడుస్తున్నది,ఈరోజు ఇరు వర్గాలు పొలంలోకి వెళ్ళగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగి ఒకరినొకరు కత్తులతో దాడి చేసుకున్నారు,ఇరు వర్గాలకు చెందిన 4 గురికి తీవ్ర గాయాలు సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు....పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...?

## సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణ చేసిన ఇద్దరిపై కేసు నమోదు

**తొలిసమయం మార్చి 03 మహబూబాబాద్**

జిల్లా కొత్తగూడ మండల ప్రతినిధి ఏజాజ్ అలీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కోనాపురం గ్రామంలో తమ గ్రామానికి సంబంధించిన వాట్సాప్ గ్రూప్లో పెద్దిరెడ్డి వెంకటేశ్వర్లు మరియు అతని తమ్ముడైన పెద్దిరెడ్డి అనిల్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి కర్ర జనార్దన్ రెడ్డి అనే వ్యక్తిని, వ్యక్తిగతంగా దూషించినందుకు సదరు వ్యక్తి ఫిర్యాదు మేరకు కొత్తగూడ ఎస్సై కుశ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంత్రి సీతక్క ఆశీస్సులతో వివాహ వేడుకలు**



**తొలిసమయం మహబూబాబాద్**
**జిల్లా కొత్తగూడ మండల ప్రతినిధి ఏజాజ్ అలీ మార్చి 03**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని వెలుబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు బొజ్జ జంపయ్య విజయ దంపతులకు చెందిన ఏకైక కుమార్తె వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆశీస్సులతో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల బ్లాక్ అద్యక్షులు సుంకర బోయిన మొగిలి,మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి, సురేందర్,ఓబీసీ జిల్లా కార్యదర్శి వల్లెపు రంజిత్, వెలుబెల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లాడి రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకొండ వెంకటేశ్వర్లు,సునీల్,రామారావు , కొక్కు సంపత్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, వజ్జ రమేష్, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎస్ కే పాషా,కోనూకటి మల్లారెడ్డి. ఏకాంబరం. కాస్నబోయిన యాకయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

**పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం**

**విజయవాడ,మార్చి3:**
తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్లో 7,156, రెండో రౌండ్లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఇంకా మిగతావి వేరు చేయాల్సి ఉంది.

# ఘనంగా పిజేపిఎస్ 8 వ వార్షికోత్సవం

- కేక్ కట్ చేసి సంబరాలు...
- ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక..
- అధ్యక్షునిగా కోదాటి గోపాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి రడం శ్రీనివాస్

**తొలి సమయం నర్సంపేట, మార్చి 03:** నర్సంపేట పట్టణంలోని పాకాల పత్రిక జర్నలిస్ట్ పరస్పర సహకార సంఘం 8వ వార్షికోత్సవమును నర్సంపేట పట్టణంలో గల పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సంఘం అధ్యక్షుడు కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు...నర్సంపేట ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలి స్టుల అభివృద్దే లక్ష్యంగా గత 8 సంవత్సరాలు జర్నలిస్టుల పరపతి సహకార సంఘం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు.ఒకరికొరకు పరస్పరం సహకారం చేసుకుంటూ ముందుపోవాలని ఈ సందర్భంగా సూచించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



కోదాటి గోపాలకృష్ణ



రడం శ్రీనివాస్ గౌడ్

**ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక..**
పాకాల పత్రిక విలేకరుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని ఎన్నికల అధికారులుగా పోడేటి అశోక్, కాసర్ల నరసింహరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా కోదాటి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రడం శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా పాలంచ సత్యనారాయణ,కోశాధికారిగా సామల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శిగా కందుల శ్రీనివాస్ గౌడ్,గౌరవ అధ్యక్షులుగా వేములపల్లి వెంకటరామయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పిట్టల కుమారస్వామి,శీలం రమేష్,వడ్లకొండ పవిత్రన్ గౌడ్,తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్,కర్ల వెంకటరెడ్డి, మచ్చిక రమేష్ గౌడ్, పెండెం శివానంద్,జూలూరి హరిప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి**

**యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**

**తొలి సమయం హనుమకొండ మార్చి 03:**
చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్ధవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు.

సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం



ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, దేవాదుల సీఈ అశోక్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిపై ఇక వడివడిగా అడుగులు

**- అమరావతిపై తాత్సారంతో విపరీతంగా నష్టం - జగన్ తీరుతో 30 ఏళ్లు వెనక్కిపోయిన ఎపి**

**అమరావతి,మార్చి3:** రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈ క్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్లకంప చెట్లను ఇటీవలే తొలగిచారు.టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. హైదరాబాద్, ముంబై నగరాల సరసన ఉండేలా చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ది 30 ఏళు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా ఐదేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతో అభివృద్దికి అవకాశం ఉన్నా.. సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకోలేదు. రాజధాని అంటే ఏ రాస్త్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అపప్రథను మూటగ్గటుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్దిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. గత ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి రాజధానిని లేకండా చేయడమేనని వేరుగా చెప్పనక్కరర్లేదు. విశాఖకు రాజధానిని తరలించాలన్న ఆత్రుతతో విలాసవంతమైన భవంతులను నిర్మించుకున్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలోఎవరు ఉన్నా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్లో ఎపి కూడా 6వేల కోటలను కేటయించింది. ఇక టెండర్లను ఫైనల్ చేయనుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101